# నేర నియంత్రణకు

# అధికారులు కఠినంగా వ్యవహరించాలి

కీసర, ఏప్రిల్ 18 (ఆంధ్రజ్యోతి): నేర నియంత్రణకు పోలీస్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి గురువారం కీసర పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నేర నియంత్రణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పెండింగ్, గ్రేవ్ కేసుల విచారణ, ఇతర కేసుల విచారణ పురోగతిపై స్థానిక సిఐ వెంకటయ్యను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేర నియంత్రణకు అవసరమైన చట్టపరమైన చర్యలన్నీ తీసుకోవాలన్నారు. ఫిర్యాదు చేయడానికి పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన వారితో స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. అనంతరం ఉద్యోగుల పనితీరు, సలహాలు, సూచనలు తెలియజేశారు. అదే విధంగా లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దాదాపు ఏడు కోట్ల రూ.ల వరకు నగదు పట్టుబడ్డదన్నారు. అదే విధంగా మద్యం పట్టివేత కూడా జరిగినట్లు ఆయన తెలిపారు. ఎన్నికలకు పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు సీపీ తరుణ్ జోషి తెలిపారు. కార్యక్రమంలో మాల్కాజ్‌గిరి డీసీపీ పద్మాజా, ఏసీపీ నరేందర్‌గౌడ్, కీసర పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుంటున్న సీపీ తరుణ్‌జోషి

# నేర నియంత్రణలో అధికారులు కఠినంగా వ్యవహరించాలి

## విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

## రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి





హైదరాబాద్, ఏప్రిల్ 18 (పోలీస్ నిఘా) : రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి కీసర పోలీస్ స్టేషన్ అధికారులతో ఈ రోజు క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో కీసర స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ, మరియు ఇతర కేసుల విచారణ పురోగతి మీద సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచాలని,



నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సిబ్బంది యొక్క పనితీరు గురించి తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు, వారి ఫిర్యాదులకు తక్షణమే స్పందించి సత్వర న్యాయం చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంల డీసీపీ మల్కాజిగిరి పద్మజ ఐపిఎస్, ఏసిపి నరేందర్ గౌడ్, కీసర పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో అధికారులు కఠినంగా వ్యవహరించాలి

## విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలిరాచకొండ కమిషనర్ తరుణ్  జోషి



తెలంగాణ వీణ, మల్కాజ్గిరి... నియంత్రణలో అధికారులు కఠినంగా వ్యవహరించాలని విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని రాచకొండ సిపి తరుణ్ జోషి తెలిపారు గురువారం సిపి కార్యాలయంలో కీసర పోలీస్ స్టేషన్ అధికారులతో క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కీసర స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ,  ఇతర కేసుల విచారణ పురోగతి మీద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచాలని, నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సిబ్బంది యొక్క పనితీరు గురించి తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళల  పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు, వారి ఫిర్యాదులకు తక్షణమే  స్పందించి సత్వర న్యాయం చేకూర్చాలని సూచించారు.  ఈ కార్యక్రమంలో  డీసీపీ  మల్కాజిగిరి పద్మజ  ఏసిపి నరేందర్ గౌడ్, కీసర పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్  ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో అధికారులు కఠినంగా వ్యవహరించాలి

- విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి
- రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్



**మల్కాజిగిరి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్ ):**
కీసర పోలీస్ స్టేషన్ అధికారులతో గురువారం రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్ క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో కీసర స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ తో పాటు, ఇతర కేసుల విచారణ పురోగతి మీద సమీక్ష ను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచాలని, నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సిబ్బంది యొక్క పనితీరు గురించి తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు, వారి ఫిర్యాదులకు తక్షణమే స్పందించి సత్వర న్యాయం చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజ ఐపిఎస్, ఏసిపి నరేందర్ గౌడ్, కీసర పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో అధికారులు

# కఠినంగా వ్యవహరించాలి

## - విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి


## - రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్





రాచకొండ తెలంగాణ షాన్, ఏప్రిల్ 18: రాచకొండ కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐ.పి.ఎస్, కీసర పోలీస్ స్టేషన్ అధికారులతో ఈ రోజు క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో కీసర స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ, మరియు ఇతర కేసుల విచారణ పురోగతి మీద సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచాలని, నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సిబ్బంది యొక్క పనితీరు గురించి తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. వారి ఫిర్యాదులకు తక్షణమే స్పందించి సత్వర న్యాయం చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజిగిరి పద్మజ ఐపిఎస్, ఏసిపి నరేందర్ గౌడ్, కీసర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో కఠినంగా ఉండాలి: సీపీ



సిబ్బందితో మాట్లాడుతున్న తరుణ్‌జోషి

కీసర, న్యూస్‌టుడే: నేర నియంత్రణలో అధికారులు కఠినంగా వ్యవహరించాలని రాచకొండ కమిషనర్ తరుణ్‌జోషి సూచించారు. గురువారం కీసర పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. అనంతరం క్రైం సమావేశం నిర్వహించారు. కీసర స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ, ఇతర కేసుల పురోగతిని సమీక్షించారు.